بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ        نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ        وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 09.01.2015 (Telugu)

**క్రొత్తగా చేరువారు వినయ, విధేయతలో అతి వేగంగా అభివృద్ధి చెందుచున్నారు. సత్కార్యములలో ముందుకు వెళ్లే ఉత్తేజము వైపు పాత అహ్మదీయులు, కుటుంబములు కూడ శ్రద్ధ వహించవలెను. ఎంతో కలతతో శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది.**

**ఈ రోజులలో దురూద్ షరీఫ్ చదువుటలో అధికముగా దృష్టి సారించవలెను.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 09.01.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తి చదివిరి.

فَاتَّقُوا اللّٰهَ مَا اسْتَطَعْتُمْ وَاسْمَعُوا وَأَطِيعُوا وَأَنْفِقُوا خَيْرًا لِأَنْفُسِكُمْ وَمَنْ يُوقَ شُحَّ نَفْسِهِ فَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ○ إِنْ تُقْرِضُوا اللّٰهَ قَرْضًا حَسَنًا يُضَاعِفْهُ لَكُمْ وَيَغْفِرْ لَكُمْ وَاللّٰهُ شَكُورٌ حَلِيمٌ ○

(అత్తఘాబున్:17,18) అనగా కనుక మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌కు భయపడుము. వినుము, విధేయులగుము. ఖర్చు చేయుము. మీ కొరకిది ఉత్తమమైనది. పిసినారి తనము నుండి రక్షింపబడు వారే విజయులగు వారు. మీరు అల్లాహ్‌కు ఉచితమైన అప్పునిచ్చినచో అతడు దానిని మీ కొరకు పెంచును. మిమ్ములను క్షమించును. అల్లాహ్ గుణగ్రహీత, వివేకవంతుడు.

అల్లాహ్ ప్రీతిని పొందుటకు అతని కొరకు పుణ్య లక్ష్యముల అభివృద్ధి కొరకు ఖర్చుచేయుచున్నది, ఖర్చు చేయు కోరిక గలది నేడు కేవలము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంస్థ మాత్రమే. ఇస్లాం ప్రచారము. ప్రచారకులను సిద్ధపరచుట, వారిని రంగస్థలములో పంపుట. లిటరేచర్ ప్రచురణ. పవిత్ర ఖుర్ఆన్ ప్రచురణ. మస్జిదుల నిర్మాణము. ప్రచార కేంద్రముల నిర్మాణము. పాఠశాలల స్థాపన. ధార్మిక బోధనను అందించుటకు వివిధ దేశములలో రేడియో కేంద్రముల స్థాపన. ఆసుపత్రుల స్థాపన. ఇతర ప్రజా సేవా కార్యక్రమాలు. దైవహక్కుకు సంబంధించిన, దాసుల హక్కులకు సంబంధించిన ఇటువంటి అనేక కార్యములు గలవు. నేడు భూమండలంపై స్వచ్ఛమైన రీతిలో అహ్మదియ్య సంఘము మాత్రమే చేయుచున్నది. ఎందుకనగా మనము వర్తమాన ఇమామ్‌ను నమ్మినందున ఈ కార్యముల అంతమును అర్థము చేసుకొన్నాము. మానసిక లోభితనము నుండి దూరమై విజయవంతులలో చేరు అంతమును అర్థము చేసుకొన్నవారిలో మనము చేరినాము. దీని భావములో విశాలత గలదు. సఫలముల వివరణ గొప్పగా గలదు. విశాలత

పొందువారు, సఫలములు పొందువారున్నారు. మంచి జీవితము పొందుటను ఆశించువారు తమ పుణ్య కోరికలను పూర్తి చేయువారు. అల్లాహ్ ప్రీతి కొరకు గడిపే సంతోషకరమైన జీవితము. వీరి జీవితములు అల్లాహ్ సంరక్షణలోకి వచ్చును. వీరి సంతోషములకు శాశ్వతత లభించి ఎల్లప్పుడు కొనసాగును. ఇహలోకములో, పరలోకములో కూడ అల్లాహ్ కృపానుసారము వీరికి సంతృప్తి కలుగును.

అల్లాహ్ తరపున సఫలములు పొందిన వారి విజయములు పరిమితము కావు. వారి సఫలముల విశాలత అనంతమగును. ఇటువంటి సఫలములు పొందిన వారు ఎంత అదృష్టవంతులు. అల్లాహ్ అప్పు వుంచుకోడు. మీ ధన త్యాగములను అల్లాహ్ ఎంతో ఆప్యాయతతో చూచును. మీరు అల్లాహ్‌కు ఉత్తమ ఋణమిచ్చినట్లు అల్లాహ్ మిమ్ములను గౌరవించును. ఋణము తిరిగి ఇచ్చేటప్పుడు అల్లాహ్ పెంచి ఇచ్చును. ఈ త్యాగము వలన అల్లాహ్ మీ పాపములను కూడ క్షమించును. మీ పాపములను క్షమించుటయే కాక మరిన్ని సత్కార్యములు చేయుటకు అనుగ్రహించును.

అల్లాహ్ ఎంత ఆదరించునో మీరు అంచనా వేయనే వేయలేరు. అల్లాహ్ మార్గములో ఖర్చు చేయు భావము అహ్మదీయులకు మాత్రమే గలదు. అందుకే ఈ శుభముతో అహ్మదీయులు మాత్రమే ప్రయోజనము పొందుచున్నారు. అల్లాహ్ వారిని ఏ విధముగా కరుణించినాడో, వారికి త్యాగముల అనుగ్రహము లభించినదో, తమ ఆశల కంటే అధికముగా అల్లాహ్ శుభములు ఎట్లు పొందినారో అహ్మదీయులు చాలా ఉత్సాహభరితముగా ప్రస్తావించిన అనేక సంఘటనలు గలవు. ఇటువంటి పలు సంఘటనలను హుజూర్ ప్రస్తావించిరి.

బేనిన్ నుండి మన ముబల్లిఘ్ సిల్సిల ఇట్లు వ్రాసిరి. తోనో నగరములో వృద్ధులైన సులేమాన్ గారు ఆర్థికంగా చాలా బలహీనంగా యుండిరి. బేనిన్ వార్షిక సభకు వచ్చి పోయేందుకు 15 వందల సీఫా రూ॥ల కిరాయ అగును. అందులో పాల్గొనుటకు వారి వద్ద డబ్బులు లేకుండెను. వారు ప్రయత్నించి ఒక వైపు కిరాయ ఏర్పాటు చేసుకొని సభకు వచ్చిరి. కాని తిరుగు ప్రయాణానికి డబ్బులు లేకుండెను. అందుకు వారి కొరకు ఏర్పాటు చేయవలసివచ్చెను. సభ తర్వాత స్వగృహానికి చేరుకొనిరి. 4,5 రోజుల తర్వాత వఖ్ఫె జదీద్ చందా తీసుకొనువారు వారి గృహానికి పోయినప్పుడు సంతోషముగా 6 వేల సీఫా రూ॥ తీసుకొచ్చి ఇచ్చిరి. మీరింత డబ్బు ఇవ్వకండి. తక్కువ డబ్బులు ఇవ్వవచ్చును, ఇది మీ స్థాయికి మించినది. పిల్లల కొరకు కూడ వుంచుకోండని చందా తీసుకొనువారు అనిరి. వారిట్లు సమాధానమిచ్చిరి. అల్లాహ్ నాకీ డబ్బు ఇచ్చినప్పుడు నేను అతని మార్గములో ఎందుకు ఇవ్వకూడదు. ఇది నా నగదు కాదు, అల్లాహ్ న్యాసము. సభకు పోవడానికి నా వద్ద నగదు లేకుండెను. అతి కష్టముగా ఒక వైపు కిరాయ ఏర్పాటు చేసుకొని పోయి వుంటిని. తిరుగు ప్రయాణములో అల్లాహ్ ఎంతో కరుణించెను. తర్వాత మరో రెండు వేల సీఫా రూ॥ కూడ వారిచ్చిరి.

హాజీ షేఖూ గారి గురించి కేన్యా రీజన్ సీరాలియోన్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. వఖ్ఫె జదీద్ చందా తీసుకొనుటకు వఖ్ఫె జదీద్ కార్యదర్శి పోయినప్పుడు డా॥ హాజీ షేఖూ గారు వాగ్దానము వ్రాయించమని తమ కుమార్తెతో అనిరి. తాను పది వేల లేవన్ రూ॥ ఇత్తునని అనెను. ఇంత నగదు ఎక్కడి నుండి చెల్లించగలని కుమార్తెతో తల్లి అనెను. కొద్ది రోజుల తర్వాత డా॥ గారి కొందరు చిరంజీవులు వారితో

సమావేశమగుటకు వచ్చిరి. తిరిగి పోయేటప్పుడు వారు కుమార్తెకు 15 వేల లేవన్ రూ॥ ఇచ్చిరి, కూతురు తక్షణమే పది వేల రూపాయలు తండ్రికి ఇచ్చుచు నేను వాగ్దానము చేసిన ఇది నా వక్ఫె జదీద్ చందా అనెను.

ఈ సుదూర ప్రదేశములలో నివసించుచున్న అహ్మదీయులకు, అహ్మదీ పిల్లలకు కూడ అల్లాహ్ వినమ్రత కల్పించెను. వారికి చందా ప్రాముఖ్యత తెలుసు. వారి హృదయములలో ఎవరు ఆలోచన కలిగించుచున్నారు ? అల్లాహ్ తప్ప మరెవ్వరు లేరు. అయినను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ పంపినాడని ప్రపంచ అంధులకు తెలియడం లేదు. క్రొత్తగా చేరువారు వినయ, విధేయతలో అతి వేగంగా అభివృద్ధి చెందుచున్నారు. సత్కార్యములలో ముందుకు వెళ్లే ఉత్తేజము వైపు పాత అహ్మదీయులు, కుటుంబములు కూడ శ్రద్ధ వహించవలెను. ఎంతో కలతతో శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది.

కాంగో కన్సాసా ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ముబాన్జా గోంగో జమాఅత్ నివాసి ముస్తఫా గారున్నారు. ఇదే సంవత్సరం రమజాన్‌లో వారు బైఅత్ చేసినారు. అనంతరం క్రైస్తవురాలైన వారి సోదరి వ్యాధి బారిన పడిరి. అధిక నగదు వారి చికిత్స కొరకు వినియోగించవలసివచ్చెను. ఇదే నెలలో ధన త్యాగము గురించి మస్జిదులో పిలుపును విని చందా చెల్లించిరి. తన సోదరి తరపున కూడ స్వస్థత కొరకు దుఆ చేయుచు చందా ఇచ్చిరి. అనంతరం వారి సోదరికి ఆరోగ్యము కలిగెను.

అల్లాహ్ కృపానుసారము నూతన అహ్మదీయులలో చందా వైపు శ్రద్ధ పెరుగుచున్నది. ఎంతో వినమ్రతతో చందా ఇచ్చుచున్నారు. ఇటులనే సంస్థ మరో విధేయులు ఇఫానా గారున్నారు. ప్రతి నెల లక్షా యాభై వేల ఫ్రాంక్ అనగా సుమారు రెండు వందల పౌండ్లు చెల్లించుచున్నారు. ఈ బీద దేశములలో ఇవి చాలా అధిక నగదులు. ఇదియే కాక రెండు లక్షల యాభై వేల జకాత్ కూడ వారందించినారు. అల్లాహ్ కృపానుసారము విశ్వాసము, నమ్మకములో ప్రగతి సాధించుచున్నారు.

భారత దేశ కాశ్మీర్ రాష్ట్ర ఇన్స్‌పెక్టర్ ఇట్లు వ్రాసిరి. గత రోజులలో శ్రీనగర్‌లో వచ్చిన వరద వలన సుమారు అహ్మదీయ కుటుంబములన్ని ప్రభావితమైనవి. ఏ ఇంటికి పోయినా చందా తీసుకొనుటకు వచ్చినాని చెప్పే ధైర్యము నాకు కలిగేది కాదు. నన్ను ప్రజలు స్వయాన చందా గురించి ప్రశ్నించేవారు. ప్రజలు చాలా సంతోషముగా మిగిలిన తమ చందా చెల్లించుటను చూచి నేను ఆశ్చర్యానికి గురైనాను. ఇంత బాధ యున్నను వారి ముఖముపై కలత ప్రభావము కనిపించలేదు. ఈ దృశ్యమును చూచి కన్నీటితో గుడ్లు తిరిగెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల కాలము గుర్తుకు వచ్చును. వారి వద్ద భుజించుటకు ఏమి లేకున్నను చందాలలో అహమహమికతో పాల్గొనేవారు. వాస్తవానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రియమైన జమాఅత్‌ను చూచి విశ్వాసము పెరుగును.

బేనిన్ నుండి మా ముఅల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ఒక నూతన అహ్మదీ అల్లాహ్ తమ కుటుంబమును అహ్మదీ చేయవలెనను ఉద్దేశముతో చందా ఇచ్చేవారు. నేడు మా కుటుంబమంతా అహ్మదీ అయినది, ధార్మిక మార్గములో ధన త్యాగ శుభము వలన ఇదంతా జరిగినదని నేను గర్వముగా చెప్పుకొంటున్నానని వారనిరి.

ఇండియా నుండి మరో ఇన్స్‌పెక్టర్ ఖమ్రుద్దీన్ గారిట్లు వ్రాసిరి. కేరళ రాష్ట్రములో 26 సంవత్సరముల ఒక నవయువకునితో నేను సమావేశమైనాను. అతడిట్లనెను. ఇంటీరియల్ డిజైనింగ్‌లో నేను చదువు పూర్తి చేసుకొని, నా తండ్రితో కలిసి వ్యాపారము ప్రారంభించినాను. చందా వఖ్ఫె జదీద్ ప్రాధాన్యత వారికి తెలుపగా

వెంటనే 2 లక్షల రూపాయలు చందా వ్రాయించెను. ఇప్పుడే పని మొదలు పెట్టినానని అనిరి. వాగ్దానము ఏ విధముగా పూర్తి అగునో అల్లాహ్‌కే తెలుసు. దుఆ కొరకు నాకు వ్రాయమని నేను వ్రాయుదునని వారనిరి. రెండవ సారి చందా తీసుకోవడానికి వెళ్లగా అనేక బ్యాంకుల నుండి నాకు ఇంటీరియల్ డిజైనింగ్ పని దొరికినది, దీని వలన ఆదాయము చాలా పెరిగినదని వారు సంతోషముగా చెప్పి, తమ వాగ్దానము ప్రకారము రెండు లక్షల చందా పూర్తిగా చెల్లించిరి.

ఇండియా నుండే నాయిబ్ నాజిమ్ మాల్ వక్ఫె జదీద్ ఇట్లు వ్రాసిరి. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములోని ఆర్థిక కార్యదర్శి కాన్పూర్ ఫరీద్ అహ్మద్ గారితో కలిసినాను. 8 సంవత్సరముల వారి కుమార్తె సజీలా తన గల్లా గురిగి ఇచ్చుచు నేను సంవత్సరమంతా చందా ఇచ్చుటకు నగదు కూడబెట్టినాను, దీనిలోని మొత్తం నగదు తీసుకొని రసీదు ఇవ్వవగలరని అనెను. ఎనిమిది సంవత్సరముల అమ్మాయి ఈమె. అల్లాహ్ కృపానుసారము వక్ఫె నౌ ఉద్యమములో కూడ యున్నది.

పిల్లలలో కలుగుచున్న ఈ ఉత్తేజము అల్లాహ్‌యే కలిగించుచున్నాడు. ఇంటి వాతావరణమును ఆధ్యాత్మికముగా వుంచవలసిన బాధ్యత తల్లితండ్రులపై కూడ గలదు. అడపా దడపా ఇతర సత్కార్యములతో పాటు చందా ప్రాముఖ్యత కూడ పిల్లలలో కలిగించవలెను. అబ్బాయి చందా తీసుకొచ్చినప్పుడు మీ తండ్రి మీ చందా ఇచ్చినాడని చెప్పగా తండ్రి గారిచ్చినదానికి తండ్రికి పుణ్యము లభించును, మేము మా భృతిలో నుండి స్వయముగా ఇత్తుమని పిల్లలు అనే సందర్భములు కూడ గలవు.

యు.కె. లజ్నలోని ఒక సభ్యురాలు అర్థికంగా చాలా బలహీనంగా యుండిరి. తమ చందా కూడ చెల్లించే స్థితిలో లేకుండిరి. కాని సాధ్యమైనంత వరకు వారు వాగ్దానము వ్రాయించిరి. ఆ మహిళకు కుట్టుట వచ్చును. కొన్ని రోజుల తర్వాతనే వారికి కుట్టేందుకు ఆర్డర్లు రావడం మొదలయ్యెను. అనంతరం తమ వాగ్దానము ప్రకారము చందా చెల్లించే స్థోమత కలగడమే కాక ఎంతో అధికాదాయం వచ్చెను. కనుక వారు తమ వాగ్దానమును కూడ పెంచిరి. తహ్‌రీకె జదీద్, వక్ఫె జదీద్‌లో యు.కె లజ్న అల్లాహ్ కృపానుసారము ఎంతో శ్రమ, ధైర్యముతో తమ టార్గెట్ పూర్తి చేయడమే కాక టార్గెట్‌నకు మించి చందా చెల్లించిరను విషయమును నేనిచట ప్రస్తావించదలచితిని.

ధన త్యాగమునకు సంబంధించిన సంఘటనలివి. అల్లాహ్ ఏ విధముగా పెంచి ఇచ్చునో అనేక సంఘటనలలో మనము చూచినాము. అల్లాహ్ సత్యమైన వాగ్దానముల వాడు. అల్లాహ్ వాక్యముల సత్యము స్పష్టమగుచూనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంస్థ ప్రపంచములో ఏ దేశమైనను దానితో అల్లాహ్ సహాయముల దృశ్యములు కూడ ప్రత్యక్షమగును. పాకిస్తాన్ వెలుపల వక్ఫె జదీద్ పిలుపును ఆఫ్రికా, భారత అవసరాలను పూర్తి చేయడానికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహ్మాహుల్లాహ్ ప్రారంభించిరి. అల్లాహ్ కృపానుసారము ఇప్పుడు ఆఫ్రికాలోని 18 దేశములలో 95 మస్జిదులు నిర్మాణంలో యున్నవి. ఎక్కడ ఇస్లాంను పరిచయం చేయాలో, ఇస్లాం ప్రచారం చేయాలో అక్కడ మస్జిదు నిర్మించమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. ఈ సంవత్సరం 204 క్రొత్త మస్జిదులు నిర్మించబడినవి. ఇటులనే 184 ప్రచార కేంద్రాలు నిర్మించబడినవి.

అనేక బైఅత్‌లు వృథా అగుచున్నవి. కనుక కనీసం 70 శాతం బైఅత్‌లను తిరిగి తీసుకరావాలని నేను ఖిలాఫత్ మొదటి సంవత్సరంలోనే చెప్పియుంటిని. అల్లాహ్ కృపానుసారము ఆఫ్రికాలో ప్రత్యేకముగా జమాఅత్‌లు

కృషి కూడ చేసినవి. లక్షల సంఖ్యలో క్రొత్త సంబంధములు ఏర్పడినవి. వారు తిరిగి వచ్చిరి. ఇప్పుడ శిక్షణ కొరకు క్రియాశీలక వ్యవస్థ మొదలైనది. ఇందులో ఇంకా చురుకుదనం అవసరమున్నది. సంబంధములను ఏర్పాటు చేయుటలో అందరి కంటే ఎక్కువ ఘానా ప్రయత్నించినది. తర్వాత నైజేరియా, ఆ తర్వాత ఆఫ్రీకా ఇతర దేశములున్నవి. తన్జానియా చాలా వెనుకబడియున్నది. వీరు ప్రయత్నించవెను. బోసిన్యా స్థితులు కఠినమైనప్పుడు అనేక బోసిన్యన్లు జర్మనీ వచ్చిరి. ఒక లక్ష వరకు బోసిన్యన్లు బైఅత్ చేసినారని అందురు. కాని వారు తమ దేశమునకు తిరిగి పోయినప్పుడు సంబంధములు తెగిపోయినవి. ఇటులనే భారత్‌లో పశ్చిమ బెంగాల్‌లో బైఅత్‌లు అయినవని అందురు. అక్కడ కూడ అన్వేషించవలసిన అవసరమున్నది. సత్యస్వభావము గల వారు అల్లాహ్ రక్షించదలచిన వారు తప్పక తిరిగివత్తురు. బలహీనులు దూరమైనచో వారితో కూడ మనము సానుభూతితో వ్యవహరించవలెను. ఎందుకనగా వారు అల్లాహ్ అనుగ్రహము పొంది మరల కోల్పోయినారు. కాని మనకు సంఖ్య తగ్గినదని కలత చెందకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సంఖ్యకంటే ఎక్కువ వినయ, విధేయతలో ముందున్నవారు జమాఅత్‌లో చేరాలని శ్రద్ధ వహించేవారు. ఈ కార్యమును పూర్తి చేయుటకు జమాఅత్‌లను అల్లాహ్ అనుగ్రహించుగాక!

ఇప్పుడు నేను వఖ్ఫె జదీద్ నూతన సవత్సరమును ప్రకటించుచున్నాను. గత సంవత్సర లెక్కలను కూడ తెలిపెదను. 31 డిశంబర్‌తో వఖ్ఫె జదీద్ 57వ సంవత్సరం అల్లాహ్ శుభములతో ముగిసినది. 58వ సంవత్సరం జనవరి 1 నుండి మొదలైనది. 62 లక్షల 9 వేల పౌండ్లను సమర్పించే అనుగ్రహము అంతర్జాతీయ అహ్మదియ్య సంస్థకు లభించినది. గత సంవత్సరం కంటే 7 లక్షల 31 వేల పౌండ్లు అధికమిది. అల్‌హందులిల్లాహ్.

పాకిస్తాన్ ప్రథమ స్థానం దక్కించుకొనెను. అనంతరం ఇంగ్లాండ్, అమెరికా, జర్మనీ, కెనాడా, భారత్, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, దుబై, బెల్జియమ్, ఒక అరబ్ దేశము. కరెన్సీ లెక్కల ప్రకారం 137 శాతం పెంచి మొదటి స్థానంలో ఆస్ట్రేలియా యున్నది. తర్వాత 21 శాతంతో కెనడా, 17 శాతంతో భారత్ యున్నవి.

తల ఒక్కరి చెప్పున చెల్లింపు ప్రకారము 70 పౌండ్లతో అమెరికా మొదటి స్థానంలో యుండగా స్విట్జర్‌ల్యాండ్ 59 పౌండ్లతో, ఇంగ్లాండ్ 51 పౌండ్లు. 56 పౌండ్లతో ఆస్ట్రేలియా, బెల్జియమ్, ఫ్రాన్స్, కెనడా, జర్మని చివరి స్థానం దక్కించుకున్నది.

వఖ్ఫె జదీద్‌లో చేరువారి సంఖ్య 11 లక్షల 29 వేలు దాటినది. సంఖ్యలో పెరుగుదల ప్రకారం మాలీ, బేనిన్, నైజేరియా, బోర్కీనాఫాసు, గేంబియా, కేమరూన్ జమాఅత్‌లు చెప్పుకోదగ్గవి. మొత్తం వసూలు ప్రకారము ఆఫ్రీకాలో మొదటి స్థానం ఘానాది, తర్వాత నైజేరియా, తర్వాత మారిషస్ యున్నవి.

వసూలు ప్రకారము భారత్‌లో మొదటి రాష్ట్రాలు ఇట్లు గలవు. కేరళ, జమ్ము కాశ్మీర్, తమిళ నాడు, ఆంధ్ర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, కర్ణాటక్, ఖాదియాన్ పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, లక్ష్యదీప్, రాజస్థాన్. భారత్‌లోని ప్రథమ స్థానం పొందిన జమాఅత్‌లు. కరులాయి, కాలికట్, హైద్రాబాద్, కోల్కత్త, ఖాదియాన్, కన్నూర్ టౌన్, సోరు, పైంగాడి, చెన్నై, బంగళూరు, చివరలో మూడు జమాఅత్‌లు యున్నవి. కరుణాగపల్లి, పత్తపిరియమ్, కరాన్, ధన త్యాగము చేయువారి ధనము, కుటుంబములో అల్లాహ్ అనన్య శుభములు కలిగించుగాక!

చివరలో దుఆ గురించి సూచించదలచితిని. పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు ప్రత్యేకంగా దుఆ చేయగలరు. రబ్వాలో కూడ శాంతి భద్రతలకు విఘాతం కలిగించుటకు వ్యతిరేకులు, శత్రువులు చాలా కృషి చేయుచున్నారు.

అల్లాహ్ వారి కుట్రల నుండి ప్రతి అహ్మదీయున్ని రక్షించుగాక! వారి కుట్రను వారిపైనే పడవేయుగాక! రబ్వాలో శాంతిని కొనసాగించు గాక! ఈ సమస్యను సరైన రీతిలో పరిష్కరించుటకు ప్రభుత్వ అధికారులకు కూడ అల్లాహ్ వివేకము నొసంగుగాక!

ఇటులనే ముస్లిం ప్రపంచము, యూరప్‌లో నివసించుచున్న ముస్లింల కొరకు కూడ దుఆ చేయగలరు. ఫ్రాన్స్‌లో హింసాత్మక సంఘటన జరిగినది. ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరున జరిగినను చట్టమును చేతిలో తీసుకొని ఒకరిని హతమార్చుటతో ఇస్లాం బోధనతో ఎలాంటి సంబధము లేదు. ఇస్లాం బోధనతో దీనికి ఎలాంటి సంబంధము లేదని మేము ఎల్లప్పుడు అంటున్నాము. అయినను నామమాత్రపు వర్గములు తమ కార్యములు, హింసలను వీడడం లేదు. దీని ఫలితముగా ఇక్కడ నివసించుచున్న ముస్లిములకు స్థానికులతో ఇబ్బందులు తలెత్తును. దీనికి ప్రతిస్పందనగా మరల తప్పుడు కార్యములు జరగవచ్చును. దాడికి గురైన ఈ పత్రిక, ఇక్కడి ప్రజలు, ఇక్కడి ప్రెస్ తప్పుడు ప్రతిస్పందనలో భాగంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిపై విమర్శలు చేయవచ్చును. తప్పుడు ప్రతిస్సందనలు ఎదురైనచో ఉపదేశకుడు లేని ముస్లిములు మరల స్పందింతురు. తద్వారా అశాంతి, పీడనము పరంపర పెరిగే ప్రమాదము అధికముగా యున్నది. ఇరు పక్షములను రక్షించుటకు దుఆ చేయు బాధ్యత నేడు అహ్మదీయులదే. ఇదే విధముగా ఈ రోజులలో దురూద్ షరీఫ్ అధికముగా చదువవలెను. తమ తమ పరిధిలో శాంతి స్థాపనకు కృషి చేయగల వారు కృషి చేయవలెను. అల్లాహ్ అశాంతి నుండి ప్రపంచమును రక్షించుగాక! ఈ అశాంతి స్థితి శాంతిలోకి మారుగాక! (ఆమీన్)

✡✡✡✡✡

✡✡✡

*Summary: Nashr-o-Isha'at, Translation:Hafiz Syed Rasool Niyaz, (Telugu Desk)*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab, Mob 84376 99866

BOOK POST (PRINTED MATTER)

*To,*

.......................................................................................

.......................................................................................